

# నవభూమి

## తెలంగాణ

అనుబంధం

18 మార్చి ,2025 మంగళవారం పేజిలు:3

www.epaper.navabhoomi.in


# ఓట్ల కోసమే బీసీలు

- కాంగ్రెస్, బీజేపీ పార్టీలు:బీసీలను ఓట్ల కోసమే వాడుకుంది బీసీ రిజర్వేషన్ల అమలులో ఏనాడు చిత్తశుద్ధితో పనిచేయలేదు
- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ విమర్శ
- అసెంబ్లీలో మాట్లాడిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, పార్టీ విప్ కేపి వివేక్ నంద్



**హైదరాబాద్- మార్చి 17:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ బడ్జెట్ సమావేశంలో భాగంగా బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదంపై జరిగిన చర్చలో స్వతంత్రం లభించిన నాటి నుంచి వివిధ కమిషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ ఓట్ల కోసం బీసీలను మోసం చేసిన తీరును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వివరించారు. తెలంగాణ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42 శాతం కు పెంచుతూ ప్రవేశపెట్టిన బిల్లుకు బిఆర్ఎస్ పార్టీ తరపున మా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాం. బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లును హడావిడిగా ప్రభుత్వం చర్చకు పెట్టేముందు అఖిలపక్షం ఏర్పాటు చేసి ఉంటే బాగుండేది. ఈ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లో రేవంత్ రెడ్డి భాషపై సరిగా లేదని, వారి భాష పై తీవ్రఅభ్యంతరం వ్యక్తం చేస్తున్నాం. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ ను బిల్లుకు అన్ని పక్షాల నాయకులు ఆమోదం తెలిపి రాజ్యాంగ సవరణకై కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి ఆమోదింప చేసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.. మా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బీసీ రిజర్వేషన్లను 27 శాతం నుంచి 37 శాతానికి పెంచుతూ బీసీ రిజర్వేషన్ల బిల్లును రాష్ట్రపతికి పంపించడం జరిగింది. స్వతంత్ర భారతదేశంలో బీసీ రిజర్వేషన్ల పెంపుకై ఇప్పటికే కలిర్కర్ నేతృత్వంలో 1953లో కమిషన్ ఏర్పాటు చేసి దాని కాలం పరిమితి ముగిసిన తర్వాత 1955లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నివేదికను బుట్ట ఆకలి చేయడం జరిగింది. అదేవిధంగా 1978 లో మండల్ కమిషన్ ను ఏర్పాటు చేసి నివేదికను సమర్పించే సమయానికి బీసీ రిజర్వేషన్లు అమలైతే దేశ విభజన జరుగుతుందని నాటి ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అభివర్ణించడం జరిగింది. అనంతరం 1993లో మండల కమిషన్ నివేదికలకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించగా నాటి నుంచి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో 27% రిజర్వేషన్లు అమలుపరిచారు. ఇలా దేశ చరిత్రలో బీసీలను రాజకీయంగా ఓట్ల కోసమే వాడుకున్నారు గాని బీసీలకు చేసింది శూన్యం. ఇప్పుడు కూడా తెచ్చే బీసీ రిజర్వేషన్ల బిల్లులో రెండు భిన్నాభిప్రాయాలు తెలియజేస్తూ కమిషన్ తమ అభిప్రాయాలు తెలియజేయడం చూస్తుంటే ఇది న్యాయపరమైన చిక్కులను సృష్టించేలా ఉంది. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం ఎటువంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా బీసీ రిజర్వేషన్ల సవరణ బిల్లును కేంద్రానికి పంపి ఆమోదింప చేయాలి. గతంలో బీసీల రిజర్వేషన్లపై మండల కమిషన్ ఏర్పాటు చేస్తే బిజెపి పార్టీ కమండల్ పేరుతో బీసీ రిజర్వేషన్లను నీరు కార్చింది. ఏది ఏమైనా ఈ బీసీ రిజర్వేషన్ల సవరిస్తూ కేంద్రానికి పంపించే బిల్లు ఆమోదం పొందాలన్నారు

## కోర్టు ఆదేశాలను ధిక్కరించి

# భవన నిర్మాణం

- అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన మిరియాల ప్రీతమ్
- అక్రమంగా నిర్మించిన భవనాన్ని కూల్చివేయాలి
- 'జనం కోసం' అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి ఫిర్యాదు



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 17:** కోర్టు ఆదేశాలను ధిక్కరించి అక్రమంగా నిర్మించిన భవనాన్ని కూల్చివేయాలని కోరుతూ ప్రజావాణిలో జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. శేరిలింగంపల్లిలోని ఆదర్శనగర్ లో సర్వే నెంబర్ 58/1లో గల ప్లాట్ నెంబర్ 53లో మిరియాల ప్రీతం భవన నిర్మాణ అనుమతి తీసుకుని అందుకు విరుద్ధంగా నిర్మించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్టిల్ట్, మూడు అంతస్తుల నిర్మాణం కోసం అనుమతి తీసుకొని అక్రమంగా సెల్లార్, అదనపు అంతస్తులు నిర్మించారని తెలిపారు. ఈ అక్రమ నిర్మాణంపై కోర్టును ఆశ్రయించగా స్టేటస్ కో విధించినప్పటికీ నిర్మాణం చేపట్టి కోర్టు ధిక్కరణకు పాల్పడ్డాడని తెలిపారు. కంటెంప్ట్ ఆఫ్ కోర్ట్ కింద ఫైల్ చేసినా పట్టించుకోకుండా బిల్డర్ నిర్మాణం చేశాడని కసిరెడ్డి భాస్కరరెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. సెల్లార్, అదనపు ఫ్లోర్లు నిర్మించడంతో పాటు 53 గజాలు అదనంగా కబ్జా చేశాడనే విషయం టౌన్ ప్లానింగ్ దర్యాప్తులో బయటపడినందున వెంటనే చర్యలు తీసుకోవాలని 'జనం కోసం' డిమాండ్ చేసింది. హోటల్ పేరు పెట్టి హోటల్ నడపడంలేదని, కోర్టు కేసు దృష్ట్యా అలా నడుపుతున్నట్టు ఫేక్ హోటల్ సృష్టించాడని 'జనం కోసం' జోనల్ కమీషనర్ కు ఫిర్యాదు చేసింది. వెంటనే ఈ అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలని కసిరెడ్డి భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## మా ప్రభుత్వంపై

# నమ్మకం కలగాలి

- కేబినెట్ నుంచి మంత్రులను తొలగిస్తేనే పాలనపై పట్టున్నట్లా.. ప్రతిపక్షాలను నిలదీసిన సీఎం రేవంత్ రెడ్డి
- అన్నిటినీ సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లడమే తమ విధానం తెలంగాణలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని
- సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించి ప్రసంగం



**హైదరాబాద్, మార్చి 17:** తనకు పరిపాలనపై పట్టు రాలేదని కొందరు అంటున్నారని.. కేబినెట్ నుంచి మంత్రులను తొలగిస్తేనే పట్టు ఉన్నట్లా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అధికారులను తొలగించి.. బదిలీలు చేస్తేనే.. పరిపాలనపై పట్టు సాధించినట్లా అని ప్రతిపక్షాలను ఆయన నిలదీశారు. అన్నింటిని సరిదిదుకుంటూ వెళ్లడమే తన విధానమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వంపై అందరికీ నమ్మకం కలిగించడమే తమ లక్ష్యమని ఆయన కుండ బద్దలు కొట్టారు. సోమవారం హైదరాబాద్‌లో తెలంగాణలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రూ.6 వేల కోట్లతో ఈ పథకం చేపట్టినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా 5 లక్షల మంది నిరుద్యోగులకు లబ్ధి చేకూరుతోందన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువతకు సాయంగా ఉంటుందని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో 10 నెలల్లోనే 57,924 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని వివరించారు. అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే ఇన్నీ ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రం దేశంలోనే లేదని పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆడబిడ్డల ఆత్మగౌరవం నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళలకు త్వరలోనే 1.20 కోట్ల చీరలు పంపిణీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. స్వయం సహాయక సంఘాల మహిళలకే.. పాఠశాలల నిర్వహణ బాధ్యత అప్పగిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 29,550 పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం.. ఆర్టీసీకి రూ.5,500 కోట్లు చెల్లించామని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అదే విధంగా రైతులకు రూ.20,617 కోట్ల రుణమాఫీ చేశామని.. బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లు సైతం పెట్టామని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇప్పటికే ఎస్సీ వర్గీకరణపైనా అసెంబ్లీలో బిల్లు పెట్టామన్నారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం భారీగా అవినీతి, దుబారా చేసిందన్నారు. కానీ తాము దుబారా ఖర్చులు తగ్గిస్తూ.. అప్పులు చెల్లిస్తున్నామని చెప్పారు. నిత్యవసర ధరల నియంత్రణలో దేశంలోనే ముందున్నామని చెప్పారు. జీఎస్టీ వసూళ్లలో దేశంలోనే తెలంగాణ ముందుందని గుర్తు చేశారు. ఇక ఇసుక విక్రయంలోనే రోజు వారీ ఆదాయం రూ. 3 కోట్లు పెరిగిందన్నారు. అబద్ధాల పునాదులపై తాము ప్రభుత్వాన్ని నడపట్లేదన్నారు. దేశంలోనే ఇప్పటి వరకు ఎక్కడా కులగణన జరగలేదని గుర్తు చేశారు. దేశమంతా కుల గణన జరగాల్సిన అవసరం ఉందని.. దాని ఆవశ్యకతను సీఎం రేవంత్ రెడ్డి నొక్కి చెప్పారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఒకప్పుడు నోటిఫికేషన్ల కోసం రాష్ట్రంలో ధర్నాలు జరిగేవన్నారు. గత పదేళ్లలో ఒక్క గ్రూప్-1 పరీక్ష సైతం నిర్వహించలేదని గుర్తు చేశారు. ఇక రూ.6 వేల కోట్లతో ఇలాంటి పథకాన్ని ఎవరూ ప్రారంభించలేదన్నారు. ఒక్కో నియోజకవర్గంలో 5 వేల మందికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతోందని తెలిపారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళనతో ఫలితాలు పారదర్శకంగా ఉన్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం తెర మీదకు తీసుకు వచ్చింది. దాదాపు 5 లక్షల మందికి రూ.6 వేల కోట్ల వరకు రాయితీతో రుణాలు అందిస్తుంది. ఒక్కో లబ్దిదారుడికి రూ. 4 లక్షల వరకు మంజూరు చేస్తారు. 60 నుంచి 80 శాతం వరకు రాయితీతో రుణాలు అందజేయనుంది. ఈ పథకంలో దరఖాస్తులు స్వీకరణకు తుది గడువు ఏప్రిల్ 5వ తేదీ. ఏప్రిల్ 6 నుంచి మే 31 వ తేదీ వరకు దరఖాస్తులను పరిశీలిస్తారు. జూన్ 2 వ తేదీన రాయితీ రుణాలను ప్రభుత్వం మంజూరు చేయనుంది.

**ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాని మోదీకి లేఖ రాశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ నాయకులతో ప్రధానిని కలిసేందుకు అపాయింట్ మెంట్ కోరుతూ ఆ లేఖ రాశారు. స్థానిక సంస్థలతో పాటు విద్య, ఉద్యోగ రంగాల్లో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లకు సంబంధించి అసెంబ్లీలో రెండు బిల్లులు ప్రవేశ పెట్టారు. ఆ రెండు బిల్లులు అమోదం పొందాయి. ఈ నేపథ్యంలో బిల్లులకు కేంద్రం మద్ధతు కోరేందుకు అపాయింట్ మెంట్ ఇవ్వాలని ముఖ్యమంత్రి లేఖలో విజ్ఞప్తి చేశారు.

# గుబ్బెడి తండా దుర్గమ్మ ఉత్సవాలకు రూ 15,000 ఆర్థిక సహాయం చేసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మార్చి 17( నవభూమి):** రాయపర్తి మండల కేంద్రంలో ని గూబ్బెట తండ లో జరుగుతున్న దుర్గమ్మ తల్లి పండుగ ఉత్సవాలకు స్థానిక నాయకుల వినతి మేరకు ఎస్ ఆర్ ఆర్ ఆధ్వర్యంలో 15000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన.. ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ సహాయం ను కమిటీ సభ్యులకు పంపిణి చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి ఈ కార్యక్రమం లో మండల పార్టీ సీనియర్ నాయకులు బందెల బాలరాజ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్యాలి రాయపర్తి మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్,గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్,మండల పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి స్థానిక పార్టీ నాయకులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# ఎల్లమ్మ గుడికి రూ 50 వేల ఆర్థిక సహాయం అందించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి మార్చి 17 (నవభూమి ):** రాయపర్తి మండలం మైలారం గ్రామంలో ఎల్లమ్మ గుడి స్థలానికి 50,000 రూపాయలు చందా ఇచ్చి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.రాయపర్తి మండలం మైలారం గ్రామంలో స్థానిక ఎస్సి కాలనీ లో %-%చిర్ర పంగ వాళ్లకు సంబదించిన ఎల్లమ్మ గుడి కి భూమి అవసరం నిమిత్తం, ఈ రోజ ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలిసి అడుగగా తక్షణమే స్పందించి భూమి అవసరానిక ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన. ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లిలేతకుల రంగా రెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి మరియు పార్టీ ముఖ్య నాయకులు సంధి దేవేందర్ రెడ్డి, గబ్బేట



యాకయ్య, గజావెల్లి ప్రసాద్, కోల సంపత్, ఎల్లస్వామి, చిర్ర బిక్షపతి, చిర్ర ఎల్లయ్య, చిర్ర సోమన్న, చిర్ర యాకయ్య, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు

# పీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ



**జన్నారం, నవభూమి:-** మండల కేంద్రం లోని గాంధీనగర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు సోమవారం పీ సీ ఆర్ ఫౌండేషన్ ప్లేట్లను పంపిణీ చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ మాట్లాడుతూ 32 మంది విద్యార్థులకు ఫౌండేషన్ ద్వారా ప్లేట్లను పంపిణీ చేశామన్నారు. ఈ ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు దుర్గం తిరుపతి, ప్రశాంత్,దేవేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# స్ఫూర్తి సంస్థ ఆధ్వర్యంలో తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా సహకారంతో పరీక్షా సామగ్రి పంపిణీ

**మహబూబాబాద్ టౌన్, మార్చి 17, నవభూమి:** తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా (యుఎస్ఏ) సహకారంతో స్ఫూర్తి ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో జెడ్పిహెచ్ఎస్ కంబాలపల్లి పాఠశాలలో 71 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలుగా జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు స్ఫూర్తి సొసైటీ వివిధ రకాల సహాయం అందిస్తోందని, పోటీ పరీక్షలకు అవసరమైన స్టడీ మెటీరియల్, స్పోర్ట్స్ సామాగ్రి, టై బెల్టులతో పాటు ఈ సారి పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్స్, షార్పనర్లు, స్కేల్స్‌ను అందించి విద్యార్థుల్లో నూతనోత్సాహాన్ని నింపుతున్న సంస్థ ప్రయత్నాలను ఆయన అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు సహాయం అందించడమే తమ లక్ష్యమని, పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా ఉండి, ఇష్టంగా చదివి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ వారి ఉన్నతికి



తోడ్పడటంలో తమ సంస్థ ఎప్పుడూ ముందుంటుందని ఆయన హామీ ఇచ్చారు. విద్యార్థులు పరీక్షలకు బాగా తయారై మంచి మార్కులు సాధించి, పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య, సభ్యులు నెలకుర్తి ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు సోహెన్ బీ, ఉప్పలయ్య, కె. శ్రీనివాస రావు, తిరుపతి శిభా రాణి, సతీష్ కుమార్, సోమేశ్వర్, ఝాన్సీ, కృష్ణమూర్తి, మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, వీరభద్రం, యుగేందర్, కవిత తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినులు, విద్యార్థులు కూడా ఈ కార్యక్రమంలో సంతోషంగా పాల్గొన్నారు

# ఉచిత వైద్య శిబిరాన్ని విలేకరులు సద్వినియోగం చేసుకోండి

### టీయూడబ్ల్యూజే మండల అధ్యక్షుడు ముంత, కృష్ణయ్య



**వీపనగండ్ల, మార్చి 18 నవభూమి-** వనపర్తి జిల్లా కేంద్రంలో నేడు మెడికోవర్ ఆసుపత్రి హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని మండల పరిధిలోని విలేకరులు సద్వినియోగం చేసుకోవాలని టీయూడబ్ల్యూజే మండల అధ్యక్షుడు ముంత కృష్ణయ్య తెలిపారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ విలేకరులు తమ కుటుంబ సభ్యులతో కలిసి వైద్య శిబిరంలో ఉచితంగా 2డికో, ఈసీజీ, షుగర్, బీపీ లాంటి పలు రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేయించుకోవచ్చని తెలిపారు. వైద్యులు పరీక్షలు నిర్వహించిన తర్వాత మందులు, సలహాలు ఇస్తారని తెలిపారు

# పదోతరగతి విద్యార్థులకు పాడ్స్, పెన్స్ పెన్సిల్స్ పంపిణీ

## ■ పోనకల్ తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్

**జన్నారం, నవభూమి :-** పోనకల్ గ్రామంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలు గర్ల్స్ హైస్కూల్, ఆశ్రమ హైస్కూల్,బాయ్స్ హైస్కూల్ లలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు,పదో తరగతి పరీక్షలు వుండడంతో వారికి పోనకల్ తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ సోమవారం స్వంత ఖర్చులతో విద్యార్థులకు పాడ్స్, పెన్స్, పెన్సిల్స్ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు చాలా విలువైనవి అని,ఉన్నత చదువుల కోసం పదోతరగతి ఉత్తీర్ణత అవ్వడం మొదటి మెట్టు అని,విద్యార్థులు భయాన్ని వీడి ప్రశాంతంగా, దైర్యంగా పరీక్షలు వ్రాయాలని అన్నారు. రాష్టంలోనే పదోతరగతి ఉత్తీర్ణతలో మొదటి స్థానం పోనకల్ గ్రామంలో రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రభుత్వ విద్య అధికారి విజయ్ కుమార్, ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, అరవింద్,అప్పయి సాయి తదితరులు పాల్గొన్నారు











# బిసి బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భంగా మోదీని కలవాలి



**జన్నారం, నవభూమి:-** సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులందరికీ బీ సీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్రం తరఫున అభినందనలు. నడుస్తున్న పార్లమెంటు సమావేశాల్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప జేయుటకు తెలంగాణ రాష్ట్ర అన్ని పార్టీల నాయకులు డిల్లీ వెళ్లి గౌ ప్రధాని నరేంద్ర మోడీ ని కలిసి కోరాలని రాష్ట్ర నాయకులను బీ సీ కే యూ పీ ఎస్ కన్వీనర్ గా కోడూరి చంద్రయ్య సోమవారం కోరారు.

# యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులుగా పెండ్లి అంజయ్య ఎన్నిక



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి-నవభూమి-** యాదవ హక్కుల పోరాట సమితి మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా మూడవసారి పెండ్లి అంజయ్య యాదవ్ ఎన్నికయ్యారు.జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ సోమవారం హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో నియామక పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా పెండ్లి అంజయ్య యాదవ్ మాట్లాడుతూ తన పై నమ్మకంతో మరోమారు జిల్లా అధ్యక్షునిగా నియమించిన రాష్ట్ర నాయకులు, కుల బాంధవులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. యాదవ కులస్తుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమలో కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు,యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిగె శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకల శ్రీనివాస్ యాదవ్, బొప్పలి వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ఆశా వర్కర్‌ల వేతనాలు పెంచండి: సిపిఎం డిమాండ్

**జూలూరుపాడు,మార్చి 17 (నవభూమి ప్రతినిధి)** కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో హామీ ఇచ్చిన మేరకు రాష్ట్రంలో ఆశా వర్కర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని ఆశాలకు ఇన్సూరెన్స్ 50 లక్షలు చెల్లించాలని,మట్టి ఖర్చులు 50 వేలు రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని సీనియర్ ఆశా వర్కర్లకు ఏఎన్ఎం ట్రైనింగ్ ఇచ్చి ప్రమోషన్లు ఇవ్వాలని తదితర సమస్యలపై రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా మండల వైద్యాధికారుల కు వినతి పత్రాలు సమర్పించారు. దానిలో బాగంగా సోమవారం స్థానిక వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లుకు సి ఐ టి యు మండల నాయకులు యాసా నరేష్ అధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు.ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్ల హామీలు నెరవేర్చాలని లేని పక్షంలో భవిష్యత్తులో నిర్వహించే పోరాటాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఆశా కార్యకర్తల జిల్లా అధ్యక్షురాలు పూనెం ఝాన్సీ సభ్యులు వెంకటలక్ష్మి,పద్మ,సరోజ తదితరులు పాల్గొన్నారు

# ఏదులాపురం మునిసిపల్ కమీషనర్‌గా ఆళ్ల శ్రీనివాసరెడ్డి బాధ్యతల స్వీకరణ

**ఖమ్మంనగరం, నవభూమి, మార్చి17:** ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ గా ఆళ్ల శ్రీనివాస రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతల స్వీకరణ అనంతరం కలెక్టరేట్ లోని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఛాంబర్ లో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు

# ఆరెంపుల హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు





**ఖమ్మం రూరల్, నవభూమి, మార్చి 17:** మండలంలోని ఆరెంపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులకు సోమవారం శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా వీడ్కోలు పలికారు. ప్రధానోపాధ్యాయులు ఆమంచి సత్యనారయణ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా.. మాజీ రూరల్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు బండి జగదీష్ మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు పరీక్షలను ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా రాసి మంచి మార్కులు తెచ్చుకొని ఉత్తీర్ణత సాధించి తల్లి తండ్రులు, గురువులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు. పరీక్ష రాసే ప్రతి ఒక్క విద్యార్థికి మంచి దుస్తులు బహుమతిగా అందజేస్తానని తెలిపారు. మండల సి ఐ టి యూ నాయకులు పెరుమాళ్ళపల్లి మోహనరావు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు అయిపోయేంత వరకు మొబైల్స్, టీవీలు చూడొద్దని, విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించి తల్లితండ్రులకు,గురువులకు మంచి పేరు తీసుకు రావాలని తెలిపారు. ఈ వీడ్కోలు సమావేశంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, జామెంట్రి బాక్సులు, పెన్నులు, స్కేళ్లను రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి పప్పుల రమాదేవి, పెరుమాళ్ళపల్లి ప్రభాస్ అందజేశారు. అలాగే ఉత్తీర్ణత సాధించే ప్రతిఒక్క విద్యార్థికి నగదు ప్రోత్సాహకాలను అందజేస్తామని ఉపాధ్యాయులు, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు దావూద్, రిటైర్డ్ ఆర్ ఐ బొడ్డు కనకయ్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏ ఎం సి చైర్మన్ పప్పుల రమణ, ఏ ఏ పి సి చైర్మన్ పి.విజయ, గత నెల రోజులుగా ఉచితంగా చల్లని నీటిని అందజేస్తున్న ఎస్ కె హైమత్, ఉపాద్యాయులు కమల, ఎం.సతీష్, సి హెచ్ అశోక్, సుధాకర్, పార్వతి, కృష్ణ, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు




**ఏన్కూరు, నవభూమి, మార్చి 17:** పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఏసిపి రఘు తెలిపారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తల్లాడ మండలం వెంకటగిరి గ్రామానికి చెందిన రుద్రాక్షల వినయ్ కుమార్( 34) పాల్వంచ పట్టణానికి చెందిన కళ్యాణి తో గత కొన్నేళ్ల క్రితం వివాహం అయింది. వీరికి ఇద్దరు సంతానం. కళ్యాణి తల్లిదండ్రులు గత కొన్ని సంవత్సరాలుగా కూలి పని చేసుకుంటూ ఏనుకూరులో నివాసం ఉంటున్నారు. కళ్యాణి భర్త మద్యానికి బానిసై తరచు వేధిస్తున్నాడని, ఈనెల 5 బుధవారం చేతులతో కాళ్లతో తన్ని కొట్టి హింసించినట్లు తెలిపారు. దీంతో ఈనెల 6 తేదీన ఏన్కూరు పోలీస్ స్టేషన్లో భార్య ఫిర్యాదు చేసిందని అన్నారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు భార్యాభర్తలను కౌన్సిలింగ్ చేయడానికి ప్రయత్నించగా భర్త సహకరించలేదని తెలిపారు. అనంతరం కళ్యాణి భర్త వినయ్ కుమార్ ఒక్కడే 15వ తేదీ శనివారం సాయంత్రం పోలీస్ స్టేషన్ వచ్చాడు. భార్యాభర్తలు ఇరువురు లేకపోవడంతో ఇద్దరిని కలిసి రమ్మని పోలీసులు వినయ్ కు చెప్పి ఇంటికి పంపించారు. అనంతరం 17వ తేదీ సోమవారం ఉదయం వినయ్ ద్విచక్ర వాహనంపై పోలీస్ స్టేషన్కు వచ్చి తన వెంట తెచ్చుకున్న పురుగుల మందును స్టేషన్ ఎదుట త్రాగాడు. గమనించిన పోలీసులు వెంటనే ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం బంధువులు ఖమ్మం తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్టు తెలిపారు. వినయ్ పోలీస్ స్టేషన్లో పోలీసులు విధులకు ఆటంకం కలిగించడం, భార్యని హింసించినందుకు రెండు వేరువేరు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసిపి రఘు తెలిపారు. ఈ సమావేశంలో సీఐ ముత్తి లింగం ఎస్సై రఫీ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు కెయులో యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు




**గుండాల మార్చి 17 నవభూమి:** కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన యూజీసీ నూతన ముసాయిదాను వ్యతిరేకిస్తూ పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలో మార్చి 18న యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి బానోత్ నరేందర్ విద్యార్థులను కోరారు. సోమవారం పి.డి.ఎస్.యు. గుండాల మండల కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సుకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పి డి యస్ యూ ఇల్లందు డివిజన్ కార్యదర్శి బానోత్ నరేందర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ శక్తుల కనుసన్నాల్లో యు.జీ.సి. నూతన ముసాయిదా రూపొందించి, భారత రాజ్యాంగం ఉమ్మడి జాబితాలో పొందుపరిచిన విద్యారంగాన్ని తన గుప్పెట్లోకి తీసుకొని విద్య రంగాన్ని పూర్తిగా కాషాయీకరించడమే కాకుండా ప్రైవేట్, కార్పొరేట్ పెట్టుబడిదారులకు అప్పగించే కుట్రలకు పాల్పడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్చి 18న కేయూ లో నిర్వహించే యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సుకు కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే, కేయూ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ప్రొఫెసర్ వై.వెంకయ్య, దేశంలోని వివిధ యూనివర్సిటీ విద్యార్థుల ప్రతినిధులు హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సదస్సుకు విద్యార్థులు, అధ్యాపకులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు గుండాల మండల నాయకులు ఆశ జ్యోతి, నందిని, శ్వేత, పూజ, పూజిత, పావని, గంగాభవాని, సృజన, రిషిత తదితరులు పాల్గొన్నారు.